రామాలయ నిర్మాణం అభినందనీయం



సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

• ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 26: మండలంలోని చిల్లాపురంలో సుమారు రూ.కోటి నిధులతో గ్రామస్తులు సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. ఆలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అంతకుముందు వేదపండితులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్చరణలు మంగళ వాయిద్యాల నడుమ దేవతా మూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్ , ఆలయ గౌరవ అధ్యక్షుడు పాతూరి అంజయ్య, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి జానపాటి శ్రీను, అనుముల శ్రీనివాస్‌రెడ్డి , కోశాధికారి మల్లి కంటి రేణు బాబాయి, రామలింగయ్య, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

మండలంలోని జప్తివీరప్పగూడెంలో కోదండ రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బీఎల్ఆర్ సోమవారం భూమి పూజ చేశారు. బ్రాహ్మణులు ఎమ్మెల్యేతో నవధాన్యాలు వేయించి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, డీసీసీ కేతావత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ వంగాయలపాటి రత్నకుమారి చలపతి రావు, శ్రీనివాస్ , వేణుగోపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గడ్డికొండారంలో ఆర్థిక సాయం అందిస్తున్న జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, ఫిబ్రవరి 26: మండలంలోని గడ్డికొండారం గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కార్మికుడు కస్పరాజు నవీన్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష పంపించగా జడ్పీటీసీ పాశం రాంరెడ్డి ఆ డబ్బులను నవీన్ కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. అంతకుముందు నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, జూకురి రమేశ్, బద్దం సుధీర్, ముత్తినేని శ్యాంసుందర్, కిన్నెర అంజి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి: ఎంపీడీఓ

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 26 : నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని ఎంపీడీఓ పి.కరుణాకర్‌రావు అన్నారు. మండలంలోని గోన్యాతండా, చాంప్లాతండా, కొత్తనందికొండ గ్రామాల్లో నర్సరీలను సోమవారం పరిశీలించి, ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో ఎండిపోయిన మొక్కలను తొలగించి కొత్త మొక్కలను నాటాలన్నారు. వెంట ఎంపీఓ మోసిన్‌అలీ పాల్గొన్నారు.

ముగిసిన జోగ్ ఉత్సవాలు

యాపలపాయతండాలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చందంపేట, ఫిబ్రవరి 26 : మాఘ మాసం పురస్కరించుకొని పది రోజులుగా నిర్వహిస్తున్న మాఘమాసం పూజలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు ఉమ్మడి మండలంలోని గిరిజనతండా వాసులు కేతావత్ సర్దార్‌పూల్‌సింగ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో బెల్లం పానకంతో చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. పది రోజులుగా సాగిన జోగ్ ఉత్సవాల్లో సుమారు రూ.10 లక్షల విరాళాలు ఆలయానికి వచ్చినట్లు బావోజి తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పూల్‌సింగ్, రఘుభగత్, జీవన్‌భగత్, భజరంగ్ భగత్, బాబులాల్ పాల్గొన్నారు.

ఆర్.జి.రావు (రుక్మిణి గోవిందా రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్)
ప్రవేశ ప్రకటన
10వ తరగతి తరువాత పేద మరియు మెరిట్ కలిగిన విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ ఇస్తూ ఇంటర్ పూర్తయ్యే వరకు హాస్టల్ వసతి (అబ్బాయిలు కి మాత్రమే 2024-25) వృత్తివిద్య మరియు ఆపై చదువులకు ప్రొఫెషనల్ Courses (NEET, IIT- JEE, CAT, GATE, Civil Services Exams) అర్హత కలిగిన విద్యార్థులకు సహకారం అందించబడుతుంది. గత రెండు దశాబ్దాల నుండి విద్యారంగం లో విశేష అనుభవం గడించి వేలాది మంది విద్యార్థులకు జీవితాన్ని ఇచ్చిన శ్రీ బొంత నర్సింగ్ రావు గారు పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం మంచి ప్రణాళిక ను రూపొందించారు. రిజిస్ట్రేషన్ కొరకు చివరి తేదీ 05.04.2024.
Ph.No.9154989737, Email: rget@suryaglobalschool.com కింది లింక్ ద్వారా https://forms.gle/okDfphhDNNACZUxi6 సంప్రదించి వివరాలు నమోదు చేసుకోండి. అర్హత కలిగిన వారికి ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చెయ్యబడును. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి.
Sd/- Chairman, RG Rao Educational Trust, Hyderabad.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TO-LET
★హుజూర్ నగర్, మెయిన్ రోడ్ నందు 6 షాపులు రెంటుకు కలవు. ఈ ఫోన్ నెంబర్ నందు సంప్రదించగలరు. సెల్: 8121841370.
NT-311624

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

CHANGE OF NAME
★I, RAHAMATHULLA (Old Name), R/o. 5-9-149, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED RAHMATHULLA (New Name), S/o. Khasim Mohammed.
NT-311957
★I, HAFISA BEGUM (Old Name), R/o. 5-9-149, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as HAFEEZA BEGUM (New Name), W/o. Mohammed Rahmathulla.
NT-311957

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులే: 9182777638

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

• తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారంలో శివగంగ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, ఫిబ్రవరి 26 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం యాదవుల ఆరాధ్య దైవం శివగంగ ఆలయ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలు ఐక్యమత్యంగా ఉండి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం యాదవులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, సంఘం అధ్యక్షుడు పెంబెళ్ల భిక్షం, ఉపాధ్యక్షుడు సింగరి రాములు, చీమల మల్లయ్య, చిర్రబోయిన శ్రీనివాస్, చీమల అవిలయ్య, కడారి అంజయ్య, రామస్వామి, బొల్లికొండ గణేశ్, నాయకులు చింత ధునుంజయ్య, ఆకుల శ్రీనివాస్, పుల్లూరి దేవేందర్, నిమ్మల మధుగౌడ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ : నాగార్జున కళాశాలలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26: మిర్యాలగూడ నాగార్జున జూనియర్ కళాశాల 1989-91 బ్యాచ్ ఇంటర్మీడియట్ సీఈసీ విద్యార్థులు 33 ఏండ్ల తరువాత కళాశాలలో సోమవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు తమ స్నేహితులతో గత జ్ఞాపకాలను నెమరువేసుకోని ఆహ్లాదంగా గడిపారు. అనంతరం అధ్యాపకులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఇంద్రసేనారెడ్డి, నాగయ్య, లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు సైది రెడ్డి, రేపాల శ్రీనివాస్, సిద్దయ్య, వెంకన్న ఉన్నారు.

అ 'పూర్వ' కలయిక

నకిరేకల్ : పట్టణకేంద్రంలోని ఏవీఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులు సత్యనారాయణ, యాదవరెడ్డి, నర్సింహారెడ్డి, రాములు, భిక్షమాచారి, హైమావతికు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఒకరొకరు అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముద్దం బాలరాజు, రేవంత్, శంకర్, స్వాతి, శార్వాణి, విష్ణు, మహేశ్‌రెడ్డి, సతీశ్, సురేశ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : ఏవీఎం కళాశాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పరీక్ష మెటీరియల్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల, ఫిబ్రవరి 26 : మండలంలోని గుండ్రాంపల్లి జడ్పీహెచ్ఎస్ 1985-86 బ్యాచ్ ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష సామగ్రి ప్యాడ్, పెన్నులు, స్కేల్, పెన్సిళ్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పానుగుళ్ల వెంకటేశం మాట్లాడుతూ పాఠశాలలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5,116 ప్రోత్సాహక బహుమతిగా ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎసిరెడ్డి బుచ్చిరెడ్డి, రత్నం పుష్పానర్సింహ, హెచ్ఎం అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు తాటి ధనుంజయ, పైళ్లమల్లేశ్, లింగస్వామి, మందుల జంగయ్య, అచ్చిన వెంకటేశం పాల్గొన్నారు.

అన్నను చంపిన తమ్ముడు

• కత్తిపీటతో దాడి • కుటుంబ తగదాలే కారణం

రాంబాబు(ఫైల్)

శాలిగౌరారం, ఫిబ్రవరి 26 : కుటుంబ తగదాల నేపథ్యంలో అన్నను తమ్ముడు కత్తిపీటతో దాడి చేసి రాయితో మోది కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామంలో సోమవారం జరిగింది. శాలిగౌరారం ఎస్ఐ ఐలయ్య, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన చర్ల పల్లి పద్మకు ఇద్దరు కుమారులు. పద్మ భర్త వెంకన్న పదేండ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందాడు. ఇద్దరు కుమారుల్లో పెద్ద కొడుకు రాంబాబు(27)గ్రామంలో మొబైల్ షాపు నిర్వ హిస్తున్నాడు. చిన్న కొడుకు నవీన్ ఇటీవల ఆటో కొనుగోలు చేసి నడుపుతున్నాడు. ఇద్దరు అవివాహితులు కావడంతో తల్లితో పాటు ఒకే ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో ఇద్దరు అన్నదమ్ముల నడుమ పలుమార్లు ఘర్షణకు దిగిన ఘటనలు ఉన్నాయి. వీరికి 2.30 ఎకరాల భూమి ఉండగా గతేడాది 30 గుంటల భూమి విక్రయించారు. వచ్చిన డబ్బులతో అప్పులు తీర్చారు. కొన్ని డబ్బులు ఉండడంతో సోమవారం తల్లి పద్మ కుమారులు రాంబాబు, నవీన్‌తో కలిసి ఇల్లు మరమ్మతు కోసం మేస్త్రిని పిలిపించి మాట్లాడారు. అయితే నవీన్ ఇంటి నిర్మాణానికి తాను డబ్బులు ఇవ్వను అని తెలుపడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో రాంబాబుపై తమ్ముడు నవీన్ క్షణికావేశంలో కత్తిపీటతో దాడి చేసి మెడ భాగంపై దాడి చేయడంతో ఆయన కింద పడిపోయాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న రాంబాబును పక్కనే ఉన్న బండరాయితో తలపై మోదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై స్థానికులు ఎస్ఐకు సమాచారంతో ఇవ్వడంతో ఆయన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తమ్ముడు నవీన్ గ్రామంలో ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉంటాడని, కొన్ని సార్లు సైకోగా ప్రవర్తిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. డీఎస్పీ శివరాంరెడ్డి హత్య ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన వెంట నకిరేకల్ సీఐ రాజశేఖర్, శాలిగౌరారం ఎస్ఐ ఐలయ్య ఉన్నారు.

ఆలయానికి ఊయల బహూకరణ

హాలియా, ఫిబ్రవరి 26: మారెపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామంలో రథోత్సవం నిర్వహించారు. స్వామివారికి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన కోట్ల సూర్యప్రకాశ్, లలిత దంపతులు స్వామివారి ఊం జల్ సేవ కోసం రూ.1.16 లక్ష విలువ చేసే ఊయలను ఆలయానికి బహూకరించారు. ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి, చైర్మన్ మట్టపల్లి వెంకన్న, అర్చకుడు శేషాచార్యులు పాల్గొన్నారు.

బ్యూటీషన్ కోర్సులో శిక్షణను సద్వినియోగం చేసుకోండి

• మార్పు సొసైటీ కోఆర్డినేటర్ సరిత

నకిరేకల్, ఫిబ్రవరి 26 : బ్యూటీ పార్లర్ శిక్షణను నకిరేకల్ నియోజకవర్గ యువతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మార్పు సొసైటీ కోఆర్డినేటర్ సరిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 2న నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలకేంద్రాల్లో శిక్షణలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ముగిసిన వెంటనే సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సెల్ : 9010460535 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అయిటిపాములలో చోరీ

కట్టంగూర్, ఫిబ్రవరి 26 : మండలంలోని అయిటిపాములలో ఆదివారం ఓ ఇంట్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన దానబోయిన నర్సమ్మ ఈ నెల 21న ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉన్న కుమారుడి వద్దకు వెళ్లారు. ఇదే అదునుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వెనుకాల తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువాను ధ్వంసం చేసి అందులోని రెండున్నర తులాల బంగారం, 26 తులాల వెండి పట్టాగొలుసులు అపహరించుకుపోయారు. పక్కింటి ఏకాంబరం ద్వారా విషయం తెలుసుకున్న బాధితులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి

నిడమనూరు, ఫిబ్రవరి 26 : అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్యకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను కందుకూరి కోటేశ్, కొమాండ్ల గుర్వయ్య, కోదండ చరణ్‌రాజ్, శేఖర్, బాలనారాయణ పాల్గొన్నారు.

స్వాన్ చేయూత

నార్కట్‌పల్లి ఫిబ్రవరి 26 : తాము చదువుకున్న పాఠశాలలో విద్యనభ్యసించిన వివిధ బ్యాచ్‌ల మిత్రులు ఆపదలో ఉండడంతో వారికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకుంటున్నారు జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. పాఠశాల పూర్వ విద్యార్థులు స్వాన్ (స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి)అనే సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ద్వారా ఇటీవల కక్కిరేణి గ్రామానికి చెందిన నల్ల నవీన్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. నవీన్‌కు 8 నెలల పాప, భార్య ఉన్నారు. నవీన్ కుటుంబానికి సోమవారం స్వాన్ సభ్యులు 40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మండలంలోని ఏనుగులదోరి గ్రామానికి చెందిన పనస మల్లేశం తాటి చెట్టు పై నుంచి పడి రెండు కాళ్లు విరిగాయి. ఆయనకు రూ.21 వేలు క్వింటన్నర బియ్యం అందజేశారు. అలాగే ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురైన జాల శివ కాలు విరగడంతో 2 నెలలుగా చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయనకు రూ. 10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు మెరుగు శ్రవణ్, దామెర నవీన్, కన్నెబోయిన నర్సింహ, గూడూరు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింగ్‌రావు, రాజు, గోపి, జిల్లా మహేశ్, ఉదయ్, మామిడి సుధాకర్, మిరియాల సైదులు పాల్గొన్నారు.

బాక్సింగ్ విజేతకు అభినందన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 : తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21, 22న హైదరాబాద్‌లో 3వ సబ్ జూనియర్స్ బాలబాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎస్‌కే. హరిఫా 46-49 వెయింట్ కేటగిరిలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా హరిఫాను ం ఆర్డీఓ చెన్నయ్య తన కార్యాలయంలో సోమవారం అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ రవీందర్‌గౌడ్ ఉన్నారు.

హరిఫాను అభినందిస్తున్న ఆర్డీఓ

ప్రజలకు చేరువయ్యేందుకే గ్రీవెన్స్ డే

చిట్యాల : క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్పీ చందనాదీప్తి

• ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, ఫిబ్రవరి 26 : పోలీస్ శాఖను ప్రజలకు చేరవ చేయడం కోసమే గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎస్పీ చందనాదీప్తి అన్నారు. గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, అధిక వడ్డీ వసూలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారనే సమస్యలపై అధిక ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారుడికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఆటల్లో రాణించాలి : ఎస్పీ

చిట్యాల : పాఠశాల విద్యార్థులు విద్యతో ఆటలో కూడా రాణించాలని ఎస్పీ చందనాదీప్తి అన్నారు.

చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా గౌరవం దనం స్వీకరించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన తిలకించిన అనంతరం ఎస్పీ గేమ్స్ పతకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ, ఎస్ఐ సైదబాబు, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ పోల గోవర్ధన్, నారాయణపూర్ బ్రాంచ్ డైరెక్టర్ మురళి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బిర్రు తిరుమల్లేశ్‌పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి'

మిర్యాలగూడ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్నఎంపీపీ సరళాహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 26 : వేసవి కాలంలో తాగు నీటి సమస్యల తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో వాటర్ గ్రిడ్ అధికారులు, గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పంచాయతీ బోర్లు పనిచేయకుంటే యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయించి అందుబాటులో తేవాలని కోరారు. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికీ తాగునీరు అందించేలా ఏర్పాటు చేసి మిషన్ భగీరథ నీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి అంతరాయం ఏర్పడిన వాటి వెంటనే పునరుద్ధరించేలా చర్య తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరి శర్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సంపత్‌కుమార్, ఏఈ మౌనిక పాల్గొన్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

కొండమల్లేపల్లి: అన్ని గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాబోయే వేసవి కాలం కాబట్టి గ్రామాల్లో ప్రజలు నీళ్లు వృథా చేయకుండా పొదుపుగా వాడుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు రమావత్ జగన్‌నాయక్, రమావత్ రాణి రాజు, జాగాటి సుమలతాభాస్కర్, గంధం సురేశ్, బొడ్డుపల్లి సైదులు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, మంగ్యానాయక్, రమావత్ లాలూనాయక్, శంకర్‌నాయక్, రవి, సుఖ్యనాయక్, సేవానాయక్, రమేశ్ నాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

మిర్యాలగూడ రూరల్: బంగారుమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 26 : మండల పరిధిలోని భగ్యా గోపసముద్రం తండాలోని బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. ఆయన వెంట మార్కెట్ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, తాజా మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : సీపీఐ

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

నీలగిరి, ఫిబ్రవరి 26 : ఢిల్లీలో మద్దతు ధర కోసం పోరాడుతున్న రైతులను కాల్చి చంపుతున్న మోదీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఢిల్లీలో రైతులపై కేంద్ర ప్రభుత్వ దమన కాండను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తానని మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని రాజధానికి తరలివస్తున్న రైతులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

మృతులకు రూ. కోటి చొప్పున పరిహారమివ్వాలి

నకిరేకల్ :ఢిల్లీ కాల్పుల్లో మృ